W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
3-2-2026




06

## సామూహిక సంపూర్ణ భగవద్గీత పారాయణం

### గీత నేర్చుకో - రాత మార్చుకో

సక్రమమైన మార్గంలో నడిపించుకోవాలి అంటే మనకి జ్ఞానం కావాలి, అది సంపూర్ణ భగవద్గీత పారాయణం ద్వారానే సాధ్యమవుతుందని, భగవద్గీత పారాయణ అనేది కృష్ణుని అనుగ్రహం వల్లనే కలుగుతుందని, ఎక్కడ గీతా పారాయణం ఉంటే అక్కడ కృష్ణ పరమాత్మ అనుగ్రహం ఉంటుందని ఆలయ అర్చకులు పురాణం శ్రీనివాస్ శర్మ తెలిపారు. జీవన సత్యాన్ని అనేక మార్గాల ద్వారా రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత పారాయణం, పట్టణం లాంటి విధానాల ద్వారా మానవ జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు.


07

# బి ఫామ్ టెన్షన్..!

## ఉపసంహరించుకునేది ఎందరో..?

### ఎన్నికల బరిలో నిలిచేదెవరు..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం కార్పొరేషన్ తోపాటు మరో రెండు నియోజకవర్గాల నుంచి జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ సందర్భంగా నామినేషన్ల ఘట్టం పూర్తి కాగా, ప్రధాన పార్టీలు అభ్యర్థులకు బీ ఫారంలు అందలేదు. ఒకే పార్టీకి చెందిన పలువురు ఆశావహులు ఒకే స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 3వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండగా ఎందరు విత్ డ్రా చేసుకుంటారు..? ఎవరికి బీ ఫారం వస్తుందనే దానిపై స్పష్టత సోమవారం వరకు రాలేదు. కొత్తగూడెం కార్పొరేషన్కు మొదటిసారిగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ 60 డివిజన్లుండగా ఆయా పార్టీల నుంచి భారీ సంఖ్యలో నామినే షన్లు దాఖలు చేయడం గమనార్హం.

భద్రాద్రి బ్యూరో, మహా


08

## పదేళ్లు పత్తాలేరు

- ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా..?
- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు


03

## విద్యుత్ ఏడీ కార్యాలయ నూతన భవనం ప్రారంభం

మణుగూరు మండలం గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాన్ని శుభప్రదంగా ప్రారంభించారు.

## ప్రచారంలో కొత్త పంథా


02

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు తమకు తగ్గ విధానాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొందరు ఇంటింటి ప్రచారం చేస్తుంటే, మరికొందరు వినూత్నంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో దోసెలు వేస్తూ ప్రచారం సాగుతుండగా, మరికొన్ని చోట్ల మటన్ షాపుల్లో మటన్ కొడుతూ ప్రచారం జరుపుతున్నారు.

## పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలి


06

పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం ఆయన పాల్వం చ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని దేవజ్యోతి జోరుగా ఎన్నికల ప్రచారం

**సతుపల్లి, మహా:** సతుపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన విద్యావంతురాలు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దేవ జ్యోతి సోమవారం 10వ వార్డులో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవ జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, వార్డు అభివృద్ధి ధ్యేయంగా తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. విద్యావంతురాలిగా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు పాల్గొని మాట్లాడుతూ.. దేవ జ్యోతి వంటి విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం వార్డు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అశ్వారావుపేట రింగు రోడ్డులో గుంతలు





**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రింగు రోడ్డు పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు అన్నారు. రింగు రోడ్డుపై ఒకవైపు పెద్ద పెద్ద గుంతలు, మరోవైపు దుమ్ము ధూళితో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ఈ రోడ్డుపై అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ప్రస్తుతం పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రింగు రోడ్డుకు ఆనుకుని ఏర్పడిన లోతైన గుంతల కారణంగా అటుగా వచ్చే వాహనాలకు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొందన్నారు. మలుపులు తిప్పే సమయంలో గుంతలు ఒక్కసారిగా కనిపించడంతో వాహనాలను అదుపులోకి తీసుకురావడం కష్టమవుతోందని తెలిపారు. సోమవారం అశ్వారావుపేటను సందర్శించిన తాటి వెంకటేశ్వర్లు, రింగు రోడ్డును పరిశీలించి పరిస్థితిని తీవ్రంగా ఖండించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా వీడియో విడుదల చేసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. ఆలస్యం చేస్తే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

## మున్సిపాలిటీ ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల పరిశీలన



**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పోలీసులు పరిశీలించారు. అశ్వారా వుపేట సిఐ పి. నాగరాజు, ఎస్‌హెచ్ఓ టి. యయాతి రాజు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 15 పోలింగ్ ప్రాంతాల్లో ఉన్న 35 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ప్రహరీ గోడలు, ర్యాంపులు, విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను అధికారులు పరిశీలించారు. ఎన్నికల రోజున ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, భద్రంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**మణుగూరు,మహా:** మణుగూరు మండలంలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు రూ. 60,000/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంమాట్లాడుతూ అవసరంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వ సహాయాన్ని అందించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం పేదలు, బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతిర్యాల వీరభద్రం , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా , సీనియర్ నాయకులు పోలమూరి రాజు , విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో కొత్త పంథా

### ఐదో వార్డులో కొట్టే నాగ సునీత తరపున జబర్దస్త్ టీం ప్రచారం

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు తమకు తగ్గ విధానాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొందరు ఇంటింటి ప్రచారం చేస్తుంటే, మరికొందరు వినూత్నంగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని వార్డుల్లో దోసెలు వేస్తూ ప్రచారం సాగుతుండగా, మరికొన్ని చోట్ల మటన్ షాపుల్లో మటన్ కొడుతూ ప్రచారం జరుపుతున్నారు. ఇంకొంతమంది మాత్రం రెండు అడుగులు ముందుకేసి ప్రజాదరణ పొందిన జబర్దస్త్ బృందాన్ని రంగంలోకి దింపి ప్రచారానికి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొట్టే నాగ సునీత విజయం కోసం జబర్దస్త్ బృందం ప్రచారంలో పాల్గొంది. జబర్దస్త్ కళాకారులు నవీన్ (జూనియర్ రాఘవేంద్రరావు), చిట్టిబాబు తమ హాస్యంతో ప్రజలను ఆకట్టుకుంటూ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. జబర్దస్త్ బృందం పాల్గొనడంతో ప్రచారంలో ఉత్సాహం పెరిగిందని, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని వీక్షించారని స్థానికులు తెలిపారు. వినూత్న ప్రచారాలతో వార్డులు ఎన్నికల హడావుడి మరింత వేడెక్కింది.




## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**మహా, చర్ల:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 తాజా బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రంగా నిధుల కేటాయింపులో కోత విధించడాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, రాష్ట్ర అభివృద్ధి అవసరాలను పూర్తిగా విస్మరించి కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటాను కేటాయించకుండా, కీలక మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు, సాగునీరు, పరిశ్రమల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిర్లక్ష్యం చేసిందని ఆయన అన్నారు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వ తెలంగాణ వ్యతిరేక ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ అన్యాయ బడ్జెట్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తామని, తెలంగాణకు రావాల్సిన హక్కుల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని నల్లపు దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే రేగా ప్రవర్తనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

**పినపాక(కరకగూడెం), మహా:** మాజీ ఎమ్మెల్యే రేగా ప్రవర్తనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. మణుగూరులో జరిగిన నిరసన కార్యక్రమం పేరుతో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మతిభ్రమించినట్లుగా వ్యవహరిస్తూ చేతిలో కర్ర పట్టుకొని పోలీసులను సైతం లెక్కచేయకుండా రౌడీ రాజకీయానికి తెరలేపడం తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ తరఫున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఆనాడు పార్టీకి ద్రోహం చేసి అధికార బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిన – పార్టీ మారిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాజకీయ జీవితాన్ని మరిచి నేడు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను మీడియా ముందు బూతులు తిట్టడం గర్హించదగ్గ చర్య అని అన్నారు.అధికారం పోయింది అని అసహనంతో జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు..
మీడియా సాక్షిగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వీధి రౌడీలా ప్రవర్తించడం మాజీ ప్రజా ప్రతినిధికి తగదని మండిపడ్డారు.. గతంలో టీచర్ గా,



రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన నువ్వు ఈ విధంగా ప్రవర్తించడం అంటె ఇదేనా నీ విజ్ఞానం అని ప్రశ్నించారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తల నాయకులపై చేసిన అవమానించిన మాటలను వెంటనే వెనిక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరించారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన రీతిలో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేబోయిన సుజాత, మాజీ సర్పంచ్ నియోజకవర్గ నాయకులు తోలేం నాగేశ్వరరావు, ఉపసర్పంచులు పూజారి వెంకన్న, ఈసం కోటేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, గొగ్గలి రవి, షేక్ రఫీ, పడిగ సమ్మయ్య, భూక్యా రామదాసు, కొమరం వెంకటేశ్వర్లు, దంచనాల రాజేంద్రప్రసాద్, కరకపల్లి నాగేష్, మంచాల వెంకన్న, ఎల్లబోయిన బుచ్చయ్య, తోలేం కృష్ణ, మల్రెడ్డి, అక్కిరెడ్డి నిర్మల,ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో రైల్వేల అభివృద్ధికి మొండి చెయ్యి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రైల్వేల అభివృద్ధికి మొండి చెయ్యి చూపించారని బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. సంపన్న వర్గాలకు ఊతమిచ్చేలా కేటాయింపులు ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పన రంగాలను విద్యా వైద్య రంగాలను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గతంలో ప్రకటించిన రైల్వే లైన్లు పూర్తి చేసేందుకు భారీగా నిధులు ఇస్తామని బడ్జెట్లో ప్రకటించినప్పటికీ ఏ లైనుకు ఎంత మొత్తం నిధులు ఇస్తారో కూడా చెప్పలేదని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలకమైన మల్కనగిరి భద్రాచలం మణుగూరు టు రామగుండం కొవ్వూరు టు భద్రాచలం కిరణ్ డోల్ టు కొత్తగూడెం లైన్లను ఏళ్ల క్రితం ప్రకటించిన ఇప్పటికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విచారకరమని చెప్పారు. డోర్నకల్ టు భద్రాచలం రోడ్డు డబ్లింగ్ పైన కూడా స్పష్టత ఇవ్వలేదని కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ కు కూడా ప్రస్తావనలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటుగా తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధికి నిధులు కేటాయించి న్యాయం చేయాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

# షిర్డీ సాయిబాబా 13వ వార్షికోత్సవ మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం



**పినపాక ,మహా:** మండల పరిధిఏడుల్లా బయ్యారం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తి కార్యక్రమాల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోఎమ్మెల్యే పాయంస్వయంగా పాల్గొని భక్తులకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడుల్లా బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్ రావు , ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి , సీతంపేట సర్పంచ్ పోతినేని శివశంకర్ , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న , బండారి సాంబశివరావు , అరె నవీన్ కుమార్ , కంది సుబ్బారెడ్డి , గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గంగిరెడ్డి సంజీవరెడ్డి గారు, ఉడుముల లక్ష్మా రెడ్డి గారు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యుత్ ఏడీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**పినపాక(మణుగూరు),మహా:** మణుగూరు మండలం గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాన్ని శుభప్రదంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ప్రారంభం కావడం ద్వారా మణుగూరు మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని అన్నారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, పరిపాలనా పనులు ఇకపై స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పాయం వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ నూతన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు, విద్యుత్ శాఖ సిబ్బందికి కూడా సౌకర్యవంతమైన పని వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రిసిటీ) మహేందర్ ,డీఈ జీవన్ కుమార్, ఎస్ఏఓ శ్రీధర్ , ఏడీఈ ఉమా మహేశ్వర్ రావు , ఏఏఓ సత్యనారాయణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## పినపాక ఎంపీడీవోగా వెంకటేశ్వరరావు

**పినపాక ,మహా:** పినపాక ఎంపీడీవో గా కంటిపూడి వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత మూడు సంవత్సరాలుగా పినపాక ఎంపీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన సోమవారం ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీడీవో గా పనిచేస్తున్న సంకీర్త్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఆయన జిల్లా కలెక్టర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అందజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిశారు.

## రామారావుకు నివాళులర్పించిన బహుజన సేవాసమితి వ్యవస్థాపకులు బాలకృష్ణ



**తల్లాడ, ఫిబ్రవరి, 2, (మహా ):** తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన ఇలారపు రామారావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జర్నలిస్టులు గొర్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొర్ల రాంబాబు ఉన్నారు.

## రిపోర్టర్ సురేష్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి



**తల్లాడ ఫిబ్రవరి 2, (మహా ):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రిపోర్టర్ అద్దంకి సురేష్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఉపాధ్యాయులు మేడి నాగేశ్వరరావు, జర్నలిస్టులు గొర్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి, ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, గొల్లమందల దేవా, తదితరులు ఉన్నారు.


# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000 తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం ఫెన్సింగ్ కౌజు పిల్లలు ఫీడ్ అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరం గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ పక్షుల పెంపకం చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు బ్యాక్‌యార్డ్ యూనిట్లు సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టులకు రాత పరీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న నాలుగు అసిస్టెంట్ చైన్మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం సర్వే మద్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా పదిమంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో తొమ్మిది మంది సోమవారం నిర్వహించిన ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరయ్యారు. పదిమంది సర్వే మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో 82 మంది వ్రాత పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎజిఎం(పర్సనల్) జీవి.మోహన్ రావు ఆధ్వర్యంలో ఏరియా సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జివిటిసి మేనేజర్ జిలక్ష్మణ్ సహకారంతో పరీక్షా కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన



ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం.వెంకటేశ్వర్లుతో పాటు ఎజిఎం(పర్సనల్) జీవి.మోహన్ రావు, ఏరియా సర్వే ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు, డివైపిఎం జి.హరీష్, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయ అధికారి కే.చంద్రశేఖర్, సర్వే విభాగం అధికారులు సుబ్రహ్మణ్యం, ఓం ప్రకాష్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, జివిటిసి కార్యాలయ సిబ్బంది, రాత పరీక్ష అండ్ ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి





**పినపాక,మహా:** తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట బడ్జెట్ పత్రులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు మాదాస్ అఖిల్ మాట్లాడుతూ.

2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయి అని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టింది. ఈ బడ్జెట్లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన మొత్తం రూ.1,39,289 కోట్లు మాత్రమే, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్లో సుమారు 2.6 శాతం మాత్రమే. జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉంది అని అన్నారు.

### పాఠశాల విద్యకు కేటాయింపు మూసివేతల మధ్య నిధుల కోత

కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు కేటాయించిన మొత్తం రూ.83,562 కోట్లు మాత్రమే. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కొనసాగుతున్నప్పటికీ, నిధుల పెంపు జరగలేదు. మరోవైపు దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానం అమలవుతుండటం అత్యంత ఆందోళనకరం. గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాల పిల్లలకు దగ్గరలోని పాఠశాలలు లేకుండా చేస్తున్న ఈ విధానం విద్యను హక్కు నుండి దూరం చేసే ప్రయత్నంగా మారుతోంది. ఈ బడ్జెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపో వ టం వలన ఇంకా వెనుక బడే అవకాశం ఉంది.

### ఉన్నత విద్యకు కేటాయింపు - విశ్వవిద్యాలయాల బలహీనత

ఉన్నత విద్య కోసం కేటాయించిన మొత్తం రూ.55,727 కోట్లు మాత్రమే. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, పరిశోధనా సంస్థల అభివృద్ధికి ఇది పూర్తిగా సరిపోదు. ఫీజుల పెంపు, స్కాలర్షిప్‌ల తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. తద్వారా నూతనంగా ఏర్పాటు చేసస్తామన్న యూనివర్సిటీల ఏర్పాటు ఈ నిధులు సరిపోవు.

### సాంకేతిక విద్యకు కేటాయింపు - ఉపాధి అవకాశాలకు విరుద్ధం

ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఐఐటీలు, ఎనఐటీలకు సంబంధించిన సాంకేతిక విద్యా రంగానికి కేటాయింపులు సుమారు రూ. 23,000 కోట్లకు పరిమితమయ్యాయి. నిరుద్యోగ సమస్య పెరుగుతున్న సమయంలో యువతకు నైపుణ్యాలు కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది. మహిళా విద్యను పెంచటానికి నూతనంగా జిల్లాకు ఒక బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కకానీ దానికి అనుగుణంగా నిధులు కేటాయింపులు చేయలేదు. నూతన విద్యా విధానం (ఎనఈపి-2020) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం, దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒకవైపు విద్యాభివృద్ధి అంటూనే, మరోవైపు పాఠశాలల మూసివేత, నిధుల కోత ద్వారా ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తోంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం నిలిపివేసి, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ అభివృద్ధికి మూలాధారం విద్యనే అన్న సత్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి అని అన్నారు.



# పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 మహా:** ప్రతీ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి టి. రాంబాబు ఆదేశించారు. డీపీవో సోమవారం మేజర్ పంచాయతీ ని సందర్శించారు. చెత్తచెదారం కలిగిన ప్రాంతాలను పరిశీలించారు. పారిశుద్ధ్యం పనుల పట్ల అసంతృప్తి ని వ్యక్తం చేశారు. సిబ్బంది పై అగ్రహాం వ్యక్తం చేశారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో దగ్గర ఉండి చెత్త ను తొలిగించే పనులు చేయించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు.. జిల్లాలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తు సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతీ పంచాయతీలో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దోమల నివారణ కు ఫాగింగ్ తప్పనిసరిగా చేయించాలని సూచించారు. పంచాయతీలలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో మంగళవారం నుంచి సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు మొదటి విడతలో 190 మంది కి శిక్షణ అందించినట్లు తెలిపారు. మంగళవారం నుంచి జరగాల్సిన రెండో విడత సర్పంచ్ల శిక్షణ మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి 17 నుంచి నిర్వహించేందుకు "ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 571 పంచాయతీలలో 5,300 మంది వార్డు సభ్యులకు ఈ నెల 20 నుంచి ఆయా మండల స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 48 శాతం పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్ లు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అర కొర నిధులతో అన్యాయం



**నేలకొండపల్లి, మహా:** ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు తగిన మొత్తంలో జరగడం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమే. ఎన్ని ప్రసంగాలు చేసిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి పిల్లలకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా అందని ద్రాక్షా గానే మిగిలిపోతుంది. విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం వలన విద్యారంగానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఊదరగొట్టే ప్రసంగాలు ఇస్తున్న పాలకులు, విద్యారంగం పట్ల బడ్జెట్లో సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ పట్ల ప్రసంగాలు ఎన్ని చేసినా పేదలకు విద్య అందడం చాలా కష్టం. గత సంవత్సరము కేటాయింపు2.6 కంటే ఈ సారి ఏమాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హం.

# మంగాపురంతండా సర్పంచ్ ఔదార్యం



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని మంగాపురంతండా సర్పంచ్ దీరావత్ అశోక రాణి ఔదార్యం ను చాటుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం లో గుమస్తాగా పని చేస్తున్న నాగ మాతృమూర్తి సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమ్మిత్తం రూ.5 వేల ను కుటుంబ సభ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, కిషన్, రిటైర్మెంట్ కండక్టర్ రమణ, నరేష్, వెంకటేశ్వర్లు, బుడక నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# వలస కూలీల ప్రేమ జంటను ఒక్కటి చేసిన రైతులు

**నేలకొండపల్లి, మహా:** మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహన్ రావు , భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేందుకు ఓ ముఠా వస్తారు. ఇలా దాదాపు ఐదేళ్ల నుంచి గ్రామంకు వలస వచ్చి, 4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునేవారు. మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లారు. ఇలా వచ్చిన గుంపులో ఓ జంట ప్రేమలో పడ్డారు. పూల్సింగ్ (24), ఆశా (19) అనే ఇరువురు గత మూడేళ్ల గా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోదరులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పించారు. వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో చర్చించి అన్ని తానై రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అందుకు అవసరమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతే కాదు...ఈ వివాహం కు గ్రామంలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశ్వీరదించారు. సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. భాగం నరసింహారావు, మూడు శ్రీను తదితరులు పాల్గొని రైతు సోదరులను అభినందించారు

# పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం ఆయన పాల్వం చ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్దతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని



సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటిక ప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతను విస్మరించిన కేంద్ర బడ్జెట్

**జూలూరుపాడు, మహా:** ఉపాధి కల్పనలో కేంద్ర బడ్జెట్ యువతను విస్మరించారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా ఒక ప్రకటనలో విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగినప్పటికీ కేంద్ర ఉపాధి కల్పనకు బడ్జెట్లో ఎటువంటి స్పష్టమైన ప్రణాళికను ప్రతిపాదించలేదని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆదాయల క్షీణత వంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించారని అన్నారు. విభజన హామీలను పూర్తిగా విస్మరించారని, విద్య రుణాల భారంతో నలుగుతున్న పేద, మధ్యతరగతి యువతకు రుణమాఫీ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. యువతను నిర్లక్ష్యం చేస్తూ దేశ భవిష్యత్తును నిర్మించలేరన్నారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు యువత గలమెత్తి ఉపాధి, విద్య, హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించారని ప్రకటనలో విమర్శించారు.



# సామూహిక సంపూర్ణ భగవద్గీత పారాయణం



**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వేదవికాస్ టీం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గీతామృతం మంగతాయారు బృందం వారిచే సామూహిక సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించటం జరిగింది. సోమవారం ఉదయం రామాలయ అర్చక స్వాములు పురాణం శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవ జీవితం అనేక జన్మల పుణ్యం, అటువంటి జీవితం ఆశామమోహాలతోటి కామ, క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యములతో నిండి ఉండి, మనుషులను చెడు మార్గాల వైపు నడిపిస్తుంది. దానిని సక్రమమైన మార్గంలో నడిపించుకోవాలి అంటే మనకి జ్ఞానం కావాలి, అది సంపూర్ణ భగవద్గీత పారాయణం ద్వారానే సాధ్యమవుతుందని, భగవద్గీత పారాయణ అనేది కృష్ణుని అనుగ్రహం వల్లనే కలుగుతుందని, ఎక్కడ గీతా పారాయణం ఉంటే అక్కడ కృష్ణ పరమాత్మ అనుగ్రహం ఉంటుందని ఆలయ అర్చకులు పురాణం శ్రీనివాస్ శర్మ తెలిపారు. జీవన సత్యాన్ని అనేక మార్గాల ద్వారా రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత పారాయణం, పట్టణం లాంటి విధానాల ద్వారా మానవ జీవితాలను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరు" గీత నేర్చుకొని - రాత మార్చుకోవాలని " కోరారు. ఈ



కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు. సామూహిక సంపూర్ణ భగవద్గీత పారాయణంతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి, సీనియర్ గ్రామీణ వైద్యులు శ్రీనాధుని రామరాజు, పెద్దలు గోరంట్ల సాంబశివరాజు, లేళ్ళ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై నిర్ణయం

- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గం రాక
- జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం....
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీల ఏర్పాటు...
- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర ప్రముఖులు రాక....
- ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులను ఆహ్వానించనున్న కమిటీ
- ఆవిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళన సభ....



**చర్ల, ఫిబ్రవరి 2, ( మహా ):** మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద త్వరలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడు మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దళితరత్న, మహానాడు రాష్ట్ర నాయకులు శ్రీ తడికల లాలయ్య గారి అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తోటమల్ల రమణమూర్తి,ఎడెల్లి గణపతి మాట్లాడుతూ మండల మాల మహానాడు ప్రముఖ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు నరసింహారావు( రిటైర్డ్ ఉపాధ్యాయులు), కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు సలహాలు సూచనలతో మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు, దీనికిగాను విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల నాయకులు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మాలమహానాడు నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు గారు, రూంజా సుమన్ గారు, కొంగూరు సత్యనారాయణ గారు,ఇప్పా ప్రభుదాసు గారు, చీదరగడ్డ రవి గారు, కొంగూరు శ్యామసుందర్ గారు, జెట్టి వెంకటేశ్వర్లు గారు, తోకల లక్ష్మణరావు గారు తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు,కొయ్యూరు గ్రామాల శ్రీ సిర్రాజు ఇసుక సొసైటీ సమస్యని పరిష్కరించండి

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**చర్ల, మహా:** చర్ల మండలం చీమలపాడు కొయ్యూరు గిరిజన సొసైటీలను వేరువేరుగా నడుపుకొడుటకు నిబంధనలు ఉన్న తప్పుడు పద్ధతుల్లో ఒకటే సొసైటీగా సభ్యత్వాన్ని చేర్పించి స్థానిక రాజకీయ ఆధిపత్యంతో వివాదం చేస్తున్నారు అని అన్నారు. నిబంధనల ప్రకారమే చీమలపాడు కొయ్యూరు సొసైటీలను వేరువేరుగా ఏర్పర్చి ఆ గ్రామాల ఆదివాసి అందులోకి న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, జిల్లా కార్యదర్శి మద్దా బిక్షం, రాష్ట్ర నాయకులు కే .రంగారెడ్డి జిల్లా అధికారులైన ఏవో కి, టిఎస్ఎండిసి పిఓ ,శంకర్ నాయక్ కలిసి వినతిపత్రం అందజేసి డిమాండ్ చేయడం జరిగింది. అధికారులు స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని వారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కార్యవర్గ సభ్యులు జాటోత్ కృష్ణ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు సాయన్న శివప్రశాంత్, చర్ల పార్టీ మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య, నాగరాజు, చీమలపాడు సొసైటీ అధ్యక్షురాలు ఇర్పా సామ్రాజ్యం, బెల్లంకొండ ధన, తల్లాడ నాగలక్ష్మి, కారం స్వప్న, ఒట్టే సంధ్యారాణి, గెలగల శాంతకుమారి, ఎలగల విజయలక్ష్మి, కాక పార్వతి, మండప నాగమణి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి

### భద్రాచలం నుండి కొత్తగూడెం బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ సైకిల్ ప్రకాష్




**భద్రాచలం, మహా:** కొత్తగూడెం పాల్వంచలో జరగనున్న మున్సిపల్ ఎలక్షన్స్ కు తనదైన శైలిలో ప్రచారం చేయాలని బయలుదేరిన భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సైకిల్ ప్రకాష్. ఇంతకుముందు భద్రాచలం నుంచి సైకిల్ యాత్రతో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కూడా ఇదే తరహాలో సైకిల్ యాత్ర ద్వారా ప్రచారం చేసి తన మార్క్ ని చాటి చెప్పారు.

## బి ఫామ్ టెన్షన్..!

### ఉపసంహరించుకునేది ఎందరో..?

### ఎన్నికల బరిలో నిలిచేదెవరు..?

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం కార్పొరేషన్ తోపాటు మరో రెండు నియోజకవర్గాల నుంచి జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ సందర్భంగా నామినేషన్ల ఘట్టం పూర్తి కాగా, ప్రధాన పార్టీలు అభ్యర్థులకు బీ ఫారంలు అందలేదు. ఒకే పార్టీకి చెందిన పలువురు ఆశావహులు ఒకే స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 3వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండగా ఎందరు విత్ డ్రా చేసుకుంటారు..? ఎవరికి బీ ఫారం వస్తుందనే దానిపై స్పష్టత సోమవారం వరకు రాలేదు. కొత్తగూడెం కార్పొరేషన్కు మొదటిసారిగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ 60 డివిజన్లుండ గా ఆయా పార్టీల నుంచి భారీ సంఖ్యలో నామినే షన్లు దాఖలు చేయడం గమనార్హం. కొత్తగూడెం ఇల్లందు అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఒక్కోస్థానానికి ఒకరి కంటే ఎక్కువమంది నామినేషన్లు వేశారు. అధికార కాంగ్రెస్ నుంచి ఆశావహుల సంఖ్య అధికంగా ఉండడంతో బీ ఫారం స్పష్టమైన హామీ తీసుకున్నాకే పలువురు పార్టీ తరపున నామినేషన్లు వేశారు. ఇదే పరిస్థితి బీఆర్ఎస్, బీజేపీలోనూ కనిపిస్తోంది. అయితే మంగళవారం ప్రధాన పార్టీల నుంచి గెలిచే అవకాశం ఉన్న వారికి బీఫారాలు అందజేస్తున్నట్లుగా ప్రచారం జరిగింది. బి ఫాములు ఎవరికి దక్కుతాయోనని పోటీ దారుల్లో టెన్షన్ నెలకొంది.

**కాంగ్రెస్ సిపిఐ పొత్తు లేదు..**

కాంగ్రెస్ సిపిఐ పొత్తు ఉంటుందని ఈ పొత్తుతోనే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో రెండు పార్టీల అభ్యర్థులు ఉంటారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరిగింది. అయితే ఎట్టకేలకు ఈ ప్రచారానికి తెరపడింది. కాంగ్రెస్ సిపిఐ మధ్య పొత్తు ఉండదని తేలిపోయింది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ప్రధాన నాయకులు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలనే ప్రయత్నం ముమ్మరం చేసింది.

# పదేళ్లు పత్తాలేరు

- ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా..?
- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా..? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా..? అంటూ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

### గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు..?

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

### ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్..!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ.690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం 53వ డివిజన్ మేదరబస్తీకి చెందిన మహేష్, భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ ఆధ్వర్యాన కొత్తగూడెం తెలంగాణ భవన్ లో సోమవారం చేరికల కార్యక్రమం జరిగింది. గులాబీ పార్టీలో చేరిన వారికి ఎంపీ వద్దిరాజు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## కందుతున్న చిన్నారుల పాదాలు



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ పసికందుల అవస్థలు మారేది ఎన్నడూ అంటూ ప్రశ్నిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వ వెంకటేశ్వర్లు( లడ్డా) ఆవేదన వ్యక్తం చేస్తున్నారు శ్రీరాంపురం ఎస్టి కాలనీ నుండి గిరిజన చిన్నారులు చదువుకునేటందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ సారపాక ప్రభుత్వ పాఠశాలకు వెళుతూ మరల రెండు కిలోమీటర్లు నడుస్తూ ఇంటికి రావాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. శ్రీరాంపురం ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్, లేకపోవడం వల్లనే చిన్నారులు విద్యను అభ్యసించేటందుకు అనేక రకాలుగా పాట్లు పడాల్సి వస్తుంది గతంలో శ్రీరాంపురం ఎస్టి కాలనీలో అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్, హెల్త్ సెంటర్, కట్టిచ్చేటందుకు సిపిఐ పార్టీ నుండి అనేక పోరాటాలు చేయగా ఐటీడీఏ పీవో త్వరలోనే సమస్యలు పూర్తి చేస్తామని తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు అట్టి పనులను పూర్తి చెయ్యకపోవడంతో అసంతృప్తి తెలియజేస్తున్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వ వెంకటేశ్వర్లు తక్షణమే శ్రీరాంపురం ఎస్టీ కాలనీ ప్రజలకు అందించాల్సిన సౌకర్యాలను త్వరగా అందించాలని కోరారు.

## ప్రాథమిక హరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో





**జూలూరుపాడు, మహా:** స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు, రోగుల గదులను, మందులు నిల్వ చేసే గది, రక్త పరీక్షలు చేసే గదులను పరిశీలించారు. ఫార్మసీ మెయింటెనెన్స్ రికార్డులతో పాటు రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సమయపాలన పాటించని ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్, కొందరు వైద్య సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోజువారీ రోగుల సంఖ్య, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందుల నిల్వాలు, ఆసుపత్రిలో సౌకర్యాలు వంటి పలు అంశాల గురించి వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లును అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట కార్మికుల నిరసన



**కారేపల్లి, మహా:** రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా ఏఐఆరఎఫ్-ఎస్సీఆరఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు అందోళనను చేపట్టారు. ఈసందర్భంగా ఎస్‌సీఆరఎంయూ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్ కార్యదర్శి అంజియాదవ్ లు మాట్లాడుతూ 8వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, సేఫ్టీ కేటగిరి సిబ్బందికి రిస్క్ హార్డ్ షిఫ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రాక్ మెయింటెనర్ల అందరికి రూ.4200 గ్రేడ్ పే వేతనం అమలు చేయాలన్నారు. డెరక్టు రిక్రూట్‌మెంట్ కోటాలో 10శాతం పోస్టులు ఎల్‌డీసీఈ కు కేటాయించాలన్నారు. రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌సీఆరఎంయూ అసిస్టెంట్ సెక్రటరీలు కరణ్ సింగ్, బాలాజీ, వైస్ చైర్మెన్లు సుందరయ్య, అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కఅప్ష తదితరులు పాల్గొన్నారు.